క్లుప్తంగా

ఎమ్మెల్యే ఎలీజాను కలిసిన ఇడా చైర్మన్

చింతలపూడి: ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఇడా) చైర్మన్ బొద్దాని శ్రీనివాస్ మంగళవారం చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజాను మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన ఆయన దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బొద్దాని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కుట్టు మెషీన్ల పంపిణీ

కొయ్యలగూడెం: పొంగుటూరు సీయోను ప్రార్థన మందిరంలో క్రిస్మస్ సందర్భంగా వితంతువులకు ఉచితంగా కుట్టు మెషిన్లు పంపిణీ చేశారు. పాస్టర్ మల్లిపూడి సువర్ణరాజు, ప్రేమలత ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. గత 30 ఏళ్లుగా 200 మందికి పైగా వితంతువులు, ఒంటరి మహిళలకు కుట్టు మెషిన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గంగిరెడ్ల మేఘాల దేవి, సర్పంచ్ పసుపులేటి రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు గేలం శ్రీను, తోట శ్రీను, కైకవరపు గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయునికి లక్ష తమలపాకుల పూజ

కొయ్యలగూడెం: హనుమద్ వ్రత మహోత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం సరిపల్లి, బయ్యన్నగూడెం గ్రామాల మధ్య స్వయం భూగా వెలసిన శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు పొన్న గణపతి శర్మ ఆధ్వర్యాన స్వామివారి మూలవిరాట్ విగ్రహానికి లక్ష తమలపాకుల పూజ, ఏకాదశ అభిషేకం చేశారు. భారీగా భక్తులు పాల్గొనగా, మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు. బుధవారం అష్టోత్తర పూజ, అభిషేకం, సాయంత్రం నుంచి సువర్చల హనుమాద్ కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.

మద్దిలో వైభవంగా పూర్ణాహుతి

జంగారెడ్డిగూడెం రూరల్: జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెంలోని శ్రీ మద్ది ఆంజనేయస్వామి క్షేత్రంలో మహా పూర్ణాహుతి హోమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ దీక్షలు ఆచరించిన భక్తులు స్వామివారి సన్నిధిలో ఇరుముడులు సమర్పించిన అనంతరం మహా పూర్ణాహుతి హోమ పూజలను వీక్షించారు. ఆదాయం రూ:1,20,679 వచ్చినట్లు ఆలయ ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. ఆలయ పర్యవేక్షకులు కురగంటి రంగారావు పాల్గొన్నారు.

బాలలు ధైర్యసాహసాలతో ఉండాలి

ఏలూరు (టూటౌన్): ఎటువంటి సమస్యలు ఎదురైనా ధైర్య సాహసాలతో ఎదుర్కోవాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ బాలలకు సూచించారు. వీర్ బాల దివాస్ దినోత్సవం సందర్భంగా స్థానిక పోణంగి రోడ్డులోని రాజరాజేశ్వరి కాలనీ నందలి శ్రీరవితేజ ఎడ్యుకేషన్ సొసైటీలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1704 సంవత్సరంలో తొమ్మిదేళ్ల జోరా వార సింగ్, ఏడేళ్ల పతే సింగ్‌లను మొగలాయిలు మతమార్పిడి చేసుకోవాలంటూ హింసించడంతో వారు బలిదానం చేసుకున్నారని తెలిపారు. వారిని స్మరించుకుంటూ డిసెంబరు 26ను బాల దివాస్ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఐసీడీఎస్ సాధికారత అధికారి కేవీఎల్ పద్మావతి మాట్లాడుతూ వీర బాల దివాస్‌లో భాగంగా బాలలందరూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంపొందించుకొని ముందుకు సాగాలన్నారు. బాలల హక్కులను పొందుతూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ బాలలు వివక్షతకు, అణచివేతకు గురికావడం, ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు బాలల హక్కుల్లో ఒకటైన రక్షణ పొందే హక్కు ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

క్రీడాకారుల ప్రతిభకు పదును

- గ్రామగ్రామాన 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలు
- పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, తెల్లం బాలరాజు


ద్వారకాతిరుమల: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు


బుట్టాయగూడెం: ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

ద్వారకాతిరుమల: విద్యార్థుల ఆరోగ్యాన్ని, ఫిట్‌నెస్‌ను పెంపొందించేందుకు క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలను ప్రతిష్టాత్మకంగా చేపట్టారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండల కేంద్రం ద్వారకాతిరుమల దేవస్థానం హైస్కూల్ గ్రౌండ్‌లో పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కాసేపు సరదాగా వాలీబాల్ ఆడారు. అంతకు ముందు ఆయన గ్రౌండ్‌లోని స్టేజ్‌పై రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, సర్పంచ్ కుంటం స్వర్ణలత తదితరులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో తొలిసారిగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అచ్యుత ఏసుబాబు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, ఉక్కుర్తి వెంకట్రావు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, కొల్లి సుబ్బారావు, ములకాల పానకాలు, చెలికాని బుల్లియ్య, మానుకొండ సుబ్బారావు, షేక్ బాషా, జేసీఎస్ కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, మానుకొండ కన్నయ్య, గోపా నాగేశ్వరరావు, గుర్రాల లక్ష్మణ్, కామిరెడ్డి శ్రీనివాసరావు, మానుకొండ ప్రసాద్, తహసీల్దార్ పి.సతీష్, ఎంపీడీవో తిరుమలరావు, ఎంఈఓ పరసా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి నింపడమే సీఎం జగన్ లక్ష్యం

బుట్టాయగూడెం: ప్రతి క్రీడాకారుడిలో స్ఫూర్తిని నింపాలనే సంకల్పంతో 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం ఆటల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వ్యాయామం, క్రీడలు ప్రతి మనిషి ఆరోగ్యానికి మేలు చేస్తాయని తెలిపారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కేవీఎస్ఎన్ కుమార్, ఎంపీడీఓ ఎస్. వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ శారా శాంతి, జెడ్పీటీసీ మొడియం రామతులసి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, సొసైటీ అధ్యక్షుడు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, సర్పంచ్‌లు తెల్లం వెంకాయమ్మ, మడకం రామలక్ష్మి, ఎంపీటీసీలు తెల్లం రమణ, మొడియం వెంకమ్మ, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ బాజీ, వైఎస్సార్ సీపీ నాయకులు తెల్లం చిన్నారావు, నక్కా శివాజీ, సోదెం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో..

మండలంలోని దర్భగూడెంలో జరిగిన 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షుడు కొల్లూరి రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వలంటీర్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం

పోలవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీల్లో యువత పాల్గొని క్రీడలతో శారీరక దృఢత్వం పొందాలని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. అలాగే గూటాల, చేగొండిపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో పోటీలు జరిగాయి. ఈ పోటీలను ఐటీడీఏ పీవో సూర్యతేజ పరిశీలించి, వ్యాయామ ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కలుం హేమకుమారి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, సర్పంచ్‌లు పాడుం పుష్ప, జారం సీతారామలక్ష్మి, మైగాపుల విజయదుర్గ, ఎంపీటీసీలు కాశీ ధనలక్ష్మి, మిడియం సింగరాజు, వలవల వరలక్ష్మి, సచివాలయ కన్వీనర్ మాదేపల్లి సాయి, ఎంపీడీవో జి.శ్రీను, ఈవోపీఆర్డీ పి.శ్రీనివాసరావు, ఏపీఎం వి.శ్రీనివాసరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి పెంపునకు కృషి

వేలేరుపాడు: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా స్ఫూర్తి పెంపునకు 'ఆడుకుందాం ఆంధ్రా' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని వేలేరుపాడు తహసీల్దార్ జి.ఎలీజా అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన క్రీడా పోటీలను ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్ ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి పీవీఎస్ నాయుడు, ఎంపీడీఓ మూర్తి, ఈఓఆర్డీ శ్రీనివాసరావు జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, ఎంపీపీ వాళ్ళ లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీలు కేసగాని వెంకటేశ్వరమ్మ, మేడవరపు నాగశ్రీ, ఎంపీటీసీ కొమ్మరాజు రాంబాబు, తాట్కూరు గొమ్ము, కట్కూరు సర్పంచ్‌లు కట్టి ఉదయ్ కిరణ్, లక్ష్మణ్, వైఎస్సార్ సీపీ కన్వీనర్ కేసగాని శ్రీనివాస గౌడ్, కామినేని వెంకటేశ్వరరావు, గుద్దేటి భాస్కర్, కౌలూరి సత్తిరాజు, ఎస్‌కే షౌకత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

యువత శారీరక దృఢత్వమే ధ్యేయం

జంగారెడ్డిగూడెం: క్రీడల ద్వారా యువతను మానసిక, శారీరకంగా దృఢంగా తయారు చేయాలనే ఉద్దేశ్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని రూపొందించారని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి అన్నారు. జంగారెడ్డిగూడెం ఎంబీ సోషల్ క్లబ్ టౌన్ హాల్‌లో బాడ్మింటన్ పోటీలను మంగళవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్, పార్టీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, సీనియర్ నాయకుడు మేడవరపు విద్యాసాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, బత్తిన చిన్న, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, కౌన్సిలర్లు డి.ధనలక్ష్మి, అయినాల వెంకటరమణ మూర్తి, ఉగ్గం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

లింగపాలెం: సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి కోరారు. మంగళవారం లింగపాలెం మండలం శింగగూడెం హైస్కూల్‌లో పోటీలను ఎంపీపీ, జెడ్పీటీసీ వడ్లాని హరినాధ్‌రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర లీడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, లింగపాలెం సర్పంచ్ తగరం హేమలత, వైఎస్సార్ సీపీ నాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు, కోటగిరి హరీష్, కోటగిరి ధీరాజ్, బి.ప్రభాకరెడ్డి, శావా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్రా'

కుక్కునూరు: యువకుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి వారిని శారీరక, మానసికంగా ప్రోత్సహించేందుకే ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వైఎస్సార్ సీపీ నాయకులు రావు వినోద్, మాదిరాజు వెంకన్న బాబు అన్నారు. మంగళవారం కుక్కునూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పోటీలను తహసీల్దార్ డీఎల్ ప్రమద్వర, ఎంపీడీఓ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు, అధికారులు సెక్రటరీ మోహన్, మల్లేల చంటినాయుడు, సూర్ల రాము పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

కామవరపుకోట: క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. మండలంలో తడికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో భాగంగా పాఠశాల మైదానంలో ఆటలు పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి రజిని శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి రాజు, ఎంపీడీవో కె.శ్రీదేవి, తహసీల్దార్ డి.సత్యనారాయణ, ఈవోపీఆర్డీ మరాడియా, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

క్రీడా ప్రతిభను వెలికితీయడం కోసమే..

జంగారెడ్డిగూడెం రూరల్: విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం 'ఆడుదాం- ఆంధ్రా' ఆటల పోటీలను నిర్వహిస్తోందని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి అన్నారు. మండలంలోని వేగవరంలో ఆటల పోటీలను జెడ్పీటీసీ బాబ్జి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్కాబత్తుల నాగరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు నులకాని సూర్యచంద్రరావు, రాఘవరాజు ఆదివిష్ణు, నులకాని వీరాస్వామి నాయుడు, ఎంపీడీవో కె.విజయ్ ప్రసాద్ పాల్గొన్నారు. పట్టిన్నపాలెంలో ఆటల పోటీలను సర్పంచ్ పసుపులేటి రత్నకుమారి ప్రారంభించారు. క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేశారు. గురవాయిగూడెంలో కబడ్డీ పోటీలను సర్పంచ్ గుబ్బల సత్యవేణి ప్రారంభించారు. ఎంపీటీసీ కొయ్య రమారెడ్డి పాల్గొన్నారు. శ్రీనివాసపురంలో ఆటల పోటీలను సర్పంచ్, యడ్లపల్లి రాధిక, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు ప్రారంభించారు.

పోటీలను ప్రారంభించిన ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పూజ

టి.నరసాపురం: బొర్రంపాలెంలో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఏలూరు జిల్లా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పూజ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించడానికి సీఎం జగన్ ఈ కార్యక్రమం ప్రారంభించారన్నారు. జెడ్పీటీసీ సామంతపూడి సూరిబాబు మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా గ్రామీణ ప్రాంత యువకులకు మంచి సదవకాశాన్ని సీఎం జగన్ కల్పించారని కొనియాడారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో అద్దయ్య, ఎంపీడీవో మంగాకుమారి, తహసీల్దార్ జీవీ సుబ్బారావు, సర్పంచ్ కలపర్తి వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీలు కలపర్తి సుజాత, తోట శ్యామల, కార్యదర్శి కృష్ణ, హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చింతలపూడిలో..

చింతలపూడి: క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయని శాసన సభ్యుడు ఉన్నమట్ల ఎలీజా అన్నారు. చింతలపూడి ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్‌లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తహసీల్దార్ కృష్ణజ్యోతి, ఎంపీడీఓ మురళీకృష్ణ, ఎంఈఓ జి.రామారావు, సచివాలయాల మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు, జంగా చెన్న కేశవరెడ్డి, కె.యువరాజు,సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడలకూ ప్రోత్సాహం

కొయ్యలగూడెం: 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో ప్రారంభించారు. ప్రత్యేకాధికారి బుజ్జి బాబు పర్యవేక్షణలో ఎంపీడీవో ఆర్.బేబీ శ్రీలక్ష్మి ఆధ్వర్యాన ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ప్రభుత్వ విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించాలని, తద్వారా యువత విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. క్రీడా పోటీలను ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులు ప్రారంభించారు. తహసీల్దార్ పాసం నాగమణి, ఎంపీపీ గంజిమాల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎస్సై జీజే విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు. కాగా 15 పంచాయతీల పరిధిలో సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు 'ఆడదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని ప్రారంభించారు.


కొయ్యలగూడెం: ప్రభుత్వ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం


వేలేరుపాడు: జూనియర్ కళాశాల ఆవరణలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ ఎలీజా


పోలవరం రూరల్: పోలవరంలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి


జంగారెడ్డిగూడెం: యువతకు క్రీడా సామగ్రిని అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి


లింగపాలెం: శింగగూడెం హైస్కూల్‌లో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి, నాయకులు


జంగారెడ్డిగూడెం రూరల్: వేగవరంలో ఆటల పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి


టి.నరసాపురం: బొర్రంపాలెంలో పోటీలను ప్రారంభిస్తున్న ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పూజ


కామవరపుకోట: తడికలపూడిలో క్రీడాకారులకు కిట్లు అందజేస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి, జెడ్పీటీసీ రమేష్

ఘనంగా వంగవీటి రంగా వర్ధంతి

కొయ్యలగూడెం: దివంగత మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతిని అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు, రాధారంగా మిత్రమండలి సభ్యుల ఆధ్వర్యాన నిర్వహించారు. జంగారెడ్డిగూడెం రోడ్‌లోని ఆంధ్రా బ్యాంకు వద్ద ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ రంగా వర్ధంతిని నిర్వహించడం స్ఫూర్తిదాయకమని రోటరీ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ఆయన ఆత్మశాంతికి మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.


కొయ్యలగూడెంలో నివాళులర్పిస్తున్న అభిమానులు

కుక్కునూరులో..

కుక్కునూరు: కుక్కునూరులో కాపు సంఘం నాయకులు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గోపాలక్రిష్ణ మాట్లాడుతూ పేదలకు ఇళ్ల పట్టాల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న తరుణంలో అతి కిరాతకంగా ప్రత్యర్థులు రంగాను హతమార్చారన్నారు. కార్యక్రమంలో నాయకులు ములిశెట్టి నాగేశ్వరరావు, మల్లెల చంటినాయుడు, ఉట్కూరు సతీష్, ములిశెట్టి యుగేంధర్, సూర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడిలో..

చింతలపూడి: పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న రంగా విగ్రహానికి కాపు సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగా విగ్రహ నిర్మాణ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తోట శివనాగరాజు, ఉపాధ్యక్షులు తూము విజయ్‌కుమార్, కార్యదర్శి ముత్యాల శ్రీను(చిన్ని), ట్రెజరర్ రాఘవేంద్రరావు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే ఎలీజా
- లింగగూడెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం


గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

చింతలపూడి: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందచేస్తోందని శాసన సభ్యుడు ఉన్నమట్ల ఎలీజా అన్నారు. చింతలపూడి మండలం లింగగూడెం గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా గ్రామంలోని ఇంటింటికీ వెళ్ళి పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. కుల,మత,రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. దేశంలో ఇన్ని పథకాలు పేదల కోసం ప్రవేశపెట్టిన రాష్ట్రం లేదన్నారు. వేల కోట్లు పేదల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నారని చెప్పారు. సచివాలయ ఉద్యోగులు ఎలా పని చేస్తున్నారని, వలంటీర్లు మీ ఇంటికి వస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని ప్రతి గడపకూ వెళ్ళి మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వ పథకాలను వివరించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ పెనుగోయిన ప్రభావతి, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, నగర పంచాయతీ సచివాలయ కన్వీనర్ ఎస్.దుర్గారావు, వైఎస్సార్ సీపీ నాయకులు పెరుగు బాబూరావు, చందద్రావు, జగన్నాధరావు, చింతంపల్లి సర్పంచ్ తాండ్ర రామకృష్ణారావు, యండపల్లి సర్పంచ్ యడ్ల మోహన్‌రావు, బుల్లా దాసు, మిరియాల దిలీప్, ఎం.ఇమ్మానియేలు, ఎస్.కాంతారావు, చందూరి నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్


సందీప్ కుమార్

కామవరపుకోట: పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని లీడ్ క్యాప్ డైరెక్టర్ సొంగ సందీప్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశంతో నాడు-నేడు ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది, విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్, పుస్తకాలు అందించి, బైజూస్ ట్యాబ్‌లు ఇచ్చి విద్యార్థులను టెక్నాలజీ వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. వైద్యానికి వస్తే ఎలాంటి జబ్బు ఉన్న సరే ఆరోగ్యశ్రీ లో పెట్టి పేద వాడు బాగుండాలి అనే ఉద్దేశ్యంతో ఉచిత వైద్యాన్ని అందిస్తూ 17 కొత్త మెడికల్ కాలేజీలను పెట్టి పేద విద్యార్థులు, తక్కువ ఫీజు తో పీజీలు చదివేలా వైద్య విధానాన్ని ప్రోత్సాహిస్తున్నారని తెలిపారు. 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం ద్వారా యువత చెడు వ్యాసనాలకు బానిస కాకుండా ఆరోగ్యపరంగా, మానసిక ఉల్లాసం కల్గుతుందనే ఉద్దేశ్యంతో ఇంతటి మహోత్తర కార్యక్రమాన్ని సీఎం చేపట్టారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడులేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. 2024లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ఓటేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

పేకాట స్థావరంపై దాడి

చింతలపూడి: పేకాట, కోడి పందాల స్థావరాలపై మంగళవారం చింతలపూడి పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై కె.ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రేచర్ల పరిధిలో పేకాట స్థావరంపై నిర్వహించిన దాడిలో పేకాటాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.1,450 స్వాధీనం చేసుకున్నారు. అలాగే నాగిరెడ్డిగూడెంలో కోడిపందాల స్థావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.1,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

జంగారెడ్డిగూడెంలో..

జంగారెడ్డిగూడెం: స్థానిక సౌభాగ్య థియేటర్ సమీపంలో పేకాటపై దాడి చేసినట్లు హెచ్‌సీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ. 600 స్వాధీనం చేసుకున్నామన్నారు.